సృష్టికి మూలం మహిళ లే

- ఘనంగా మహిళా దినోత్సవం
- పలు చోట్ల మహిళలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సన్మానం
- కేక్‌కట్ చేసిన సంబురాలు జరుపుకున్న మహిళలు

శామీర్‌పేట: ఎమ్మెల్సీ కవితను కలిసిన మండల బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు అజయలక్ష్మి, మాదవి, రాణి, సంతోష.

నేరేడ్‌మెట్: సంతోష్‌నగర్ కాలనీ, జ్యోతినగర్ కాలనీల్లో మహిళా దినోత్సవంలో కార్పొరేటర్ మేకల సునీతను సన్మానిస్తున్న కాలనీవాసులు

రామంతాపూర్: ఉప్పల్ భగాయత్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో మహిళలను సన్మానిస్తున్న ఎమ్మెల్యేబి. లక్ష్మారెడ్డి.

చర్లపల్లి: ఈసీఐఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఉద్యోగులను సన్మానించిన అధికారులు

మేడ్చల్: మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో మహిళా ఎస్ఐలు, కానిస్టేబుల్స్‌తో కేక్‌కట్ చేసి సన్మానిస్తున్న సీఐ సత్యనారాయణ.

మేడ్చల్ కలెక్టరేట్: నాగారంలో మహిళా దినోత్సవంలో మాజీ కౌన్సిలర్ సబితా ఆంజనేయులు గౌడ్‌ను సత్కరిస్తున్న మహిళలు

మల్లాపూర్ వార్డు కార్యాలయంలో మహిళా దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి తదితరులు

శామీర్‌పేట : మహిళ దినోత్సవ గ్రామ సభలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ కంటం కృష్ణారెడ్డి.

రామంతాపూర్: నాచారంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌ను సన్మానిస్తున్న స్థానికులు

మల్కాజిగిరి: వెంకటాపురం డివిజన్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ సబితా కిశోర్‌ను సన్మానిస్తున్న మహిళా నాయకులు

మల్కాజిగిరి: అల్వాల్ డివిజన్ కార్యాలయంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

కాప్రా: కాప్రా ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్ రెడ్డి, శిలిషాసోమశేఖర్ రెడ్డి, శ్రీదేవియాదవ్, సునీతాయాదవ్ హాజరయ్యారు.



పీర్జాదిగూడ: మేడిపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మహిళా సిబ్బందిని సత్కరించిన సీఐ గోవిందరెడ్డి, డీఏ బాలస్వామి ,ఎస్సైలు.

రామంతాపూర్మార్చి8: హబ్సిగూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం రామంతాపూర్ ఎస్‌వీఎం గ్రాండ్‌లో, ఉప్పల్ భగాయత్‌లో భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మ హిళా దినోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళలే అని, స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. మల్కాజి గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహి ళా సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి , మాజీ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి.వి చారి ,మాజీ ప్ర ధాన కార్యదర్శి సోమిరెడ్డి , లక్ష్మీనారాయణ, కైలాశ్ పాతి గౌడ్, యాదయ్య, మహిళలు సరిత గౌడ్,మాజీ అధ్యక్షురాలు యా దమ్మ,రజిత రెడ్డి, కల్పన రెడ్డి ,లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడ్చల్ ఆర్టీసీ డిపోలో మహిళా దినోత్సవంలో మహిళా కార్మికులతో మేనేజర్ సుధాకర్, డాక్టర్ స్వరూపరాణి, ఏఈ స్నేహలత.



జవహర్‌నగర్: మహిళలతో కలిసి కేక్‌కటిచేస్తున్న జవహర్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్

జవహర్‌నగర్: మాజీ మేయర్ మేకల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

హరిపిరాల వాసి దాస కవితకు డాక్టరేట్

దాస కవిత

ఉప్పల్, మార్చి 8: ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి కవిత అర్థశాస్త్ర విభాగంలో పీహెచ్‌డీ పట్టాను పొందారు. మహబూబాబాద్ జిల్లా హరిపిరాల గ్రామానికి చెందిన దాస కవిత తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య, ఉస్మానియా యూ నివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడం తోపాటు పట్టుదలతోఉస్మానియాయూనివర్సిటీ నుంచి (ఎకనామిక్స్) అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందా రు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పీజీటీచర్‌గా పని చేస్తున్న కవిత,' ప్రాబ్లమ్స్ అండ్ ప్రాస్పెక్ట్స్ ఆఫ్ ప్రధాన మంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) స్కీం ఇన్ తెలంగాణ స్టేట్ స్టడీ ఆఫ్ సెలక్టెడ్ డిస్ట్రిక్ట్స్ అనే అంశంపై ప్రొఫెసర్ ఎం. రాములు పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. డాక్టరేట్ అవ్వడం సంతోషంగా ఉందని కవిత తెలిపారు. తన చదువుకు సహకరించిన ప్రొఫెసర్ రాములు, ఇతర ప్రొఫెసర్లకు, వీసీకి కృతజ్ఞతలు తెలిపారు.

సమాజానికి పరిశోధనలు ఎంతో అవసరం



డాక్టరేట్ పట్టాను రమ్యశ్రీకి అందజేస్తున్న చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శంకర్ లింగం

పోచారం,మార్చి8: సమాజానికి పరిశోధనలు ఎంతో అవసరమని రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పరిధిలోని హిమాయత్‌నగర్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ శంకర్ లింగం అన్నారు. నారపల్లికి చెందిన శ్రీమతి గౌరీ భట్ల రమ్యశ్రీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో డాక్టరేట్ పట్టాను అందుకుంది. కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టరేట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ కళాశాల రిజిస్ట్రార్ రవీందర్,డీన్ రాజు,కిస్టాఫర్ ప్రతాప్,హెడ్ ఆఫ్ ది కామర్స్ రాజేందర్, కంట్రోలర్,ప్రొఫెసర్ రాజేందర్‌పాల్గొన్నారు.

మహిళ లు ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ఎదగాలి

కీసరలోని మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాదవ్

కీసర, మార్చి 8: ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, ఎస్‌టీసీఎఫ్ఎల్ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావులు సూచించారు.

శనివరం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ సౌజన్యంతో సొసైటీ ఫర్‌సోషల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో కీసరలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత,మ్యాజిక్, పాటలచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వినీత, సుష్మ, కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కో-ఆర్డినేటర్ విశ్వనాథ్, కౌన్సిలర్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

కాప్రా: స్ఫూర్తి గ్రూపు ఆధ్వర్యంలో జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి రేవతి,అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి సునీత, మహిళలను శాలువాలతో సత్కరించారు.

మేడ్చల్:కండ్లకోయ సీఎంఆర్ సెల్‌లో మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఎస్ఐ అనిత,అధ్యాపకులు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

చర్లపల్లి :కుషాయిగూడ విస్టాహోమ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు

చర్లపల్లి, మార్చి8: నేరాలను నియంత్రణలో సీసీ కెమెరాల కీలకం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ విస్టా హోమ్స్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన శనిరవారం కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంక్షేమ సంఘాలు కృషి చేయాలని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా కాలనీలో మహిళలతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విస్టా హోమ్స్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీసీఎస్ ప్రతినిధుల తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవడం హర్షణీయం

పారిశ్రామికవాడల్లో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవడం హర్షణీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. పారిశ్రామికవేత్తల భవనంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల ఫేజ్3 సంఘం,ఆర్ఆర్ వైద్యశాలఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ పారిశ్రామికవేత్తల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, చర్లపల్లి ఐలా చైర్మన్ రోషిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్మికులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం ఫేజ్3 అధ్యక్షుడు మియ్యాపురం రమేశ్, సునీల్, టీఐఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మిరుపాల గోపాల్‌రావు, సీఐఏ అధ్య టక్షుడు గోవిందర్‌రెడ్డి, ఉపాధ్యాక్షుడు సురేశ్‌కుమార్, నేమూరి మహేశ్‌గౌడ్, బబ్బర్ అలీ, సతీష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు, పారిశ్రామికతవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి సదస్సుముగింపు

దుండిగల్ : మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఎం ఎం ఎల్ ఆర్ ఐ టీ ఎం)కళాశాల కు చెందిన మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అప్లికేషన్ ఆఫ్ ఏఐ ఇన్ స్మార్ట్ టెక్నాలజీస్ అండ్ అప్లికేషన్స్ - 2025 పేరిట రెండు రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. 270 పరిశోధనా పత్రాలు సమర్పించగా, 130 పత్రాలు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్, డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. మురళి ప్రసాద్ సదస్సులో పాల్గొనగా ముఖ్య అతిథిగా డీఆర్డీవో ప్రతినిధి డాక్టర్ ఎన్. కిశోర్ నాథ్ గౌరవ అతిథిగా డాక్టర్ ఎర్డెమ్ కుచె (టర్కీ) పాల్గొని ఏఐ, స్మార్ట్ మానుఫ్యాక్చరింగ్, సస్టైనబుల్ టెక్నాలజీస్‌పై మాట్లాడారు. నెక్సా డిజిటల్ ఇంజినీరింగ్ పరిశ్రమ డైరెక్టర్ సంతోష్ పరిశ్రమ -అకాడమిక్ భాగస్వామ్యంపై మాట్లాడారు. ఉత్తమ పరిశోధన పత్రాలకు బహుమతులు అందజేశారు.

సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మర్రి లక్ష్మణ్ రెడ్డి తదితరులు

బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

ఘట్ కేసర్ బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న యాదగిరి యాదవ్ తదితరులు

ఘట్‌కేసర్, మార్చి 8: బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా 14 సంవత్సరాలుగా చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జన చైతన్య సేవా సమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరి యాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో మహిళలతో పాటు రవి, ఆంజనేయులు, శశిధర్, ప్రేమ్ కుమార్, వెంకటేశ్, వీరేందర్, ప్రసన్న, శ్రీనివాస్, సురేశ్, నర్సింగ్‌రావు, గణేశ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

దుండిగల్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. నియోజకవర ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు శనివారం శంభీపూర్ కృష్ణ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

కాప్రా: అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏఎంఆర్ ప్లానెట్ మౌలాలి నుంచి రాధికా చౌరస్తా వరకు నిర్వహించిన 5కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జే.ప్రభుదాస్ ఫౌండేషన్ చైర్మన్ ఉషా

కీసర: గోధుమకుంటలోని ఓమాజయాః విశ్వమహిళా సేవాసమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ఘనంగా రామలింగేశ్వర స్వామి కల్యాణం

కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులు

మేడ్చల్, మార్చి 8: మేడ్చల్ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి జాతరలో భాగంగా శనివారం రాత్రి స్వామి కల్యాణోత్సవం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులు హాజరై, కల్యాణోత్సవం పాల్గొన్నారు. కల్యాణోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై, స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఉప్పల్, మార్చి 8: విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 పోస్టర్‌ను లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఇ. విద్యాసాగర్, ఎన్ వై కె ఎస్ జిల్లా యువజన అధికారి ఇసయ్య , కళాశాల ప్రిన్సిపాల్ పి. జయంతి రెడ్డి శనివారం ఆవిష్కరించారు.

అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం

శామీర్‌పేట, మార్చి 8: జీనోమ్‌వాలీ పోలీ స్ స్టేషన్ పరిధిలో శనివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జీనోమ్‌వాలీ తుర్కపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక అటవీ ప్రాంతంలో మంటలంటుకుని చెట్లు, ముళ్ల పొదలు కాలిపోయాయి.ఈ విషయాన్ని స్థానికులు గుర్తిం చి వెంటనే ఫైర్, పోలీస్ అధికారులకు సమాచారం అందించారు.. రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది ఫైర్‌ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకోవడంతో ప్రయాణీకులు, ప్రజలు ఊపిరిపిల్చుకున్నారు. ఈ ప్ర మాదంలోఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.